క్లుప్తంగా

రేషన్ బియ్యం స్వాధీనం



ప్రత్తిపాడు: హైవేపై ఓ గోడౌన్‌లో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని ప్రత్తిపాడు పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాలు.. ప్రత్తిపాడు మండలం చినకోండ్రుపాడు జాతీయ రహదారి సర్వీసు రోడ్డు పక్కన ఉన్న ఓ గోడౌన్‌లో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేశారన్న సమాచారం శనివారం ఎస్ఐ కె.నాగేంద్రకు అందింది. దీంతో ఎస్ఐ నాగేంద్ర, సీఎస్ డీటీ శివశంకర్ గోడౌన్‌లో తనిఖీలు నిర్వహించారు. గోడౌన్‌లో 213 బస్తాల్లో నిల్వ చేసిన సుమారు 9,585 కిలోల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. గుంటూరుకు చెందిన చీమకుర్తి జయప్రకాష్ నారాయణ విద్యానగర్‌లో ప్రజల నుంచి రేషన్ బియ్యం కొనుగోలు చేసి గోడౌన్లలో నిల్వ చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ మేరకు సీఎస్ డీటీ శివశంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ నాగేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



ప్రత్తిపాడు: పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని తహసీల్దార్ పి. శంకర్‌బాబు అన్నారు. ముప్పాళ్ల అన్నా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాత జాష్టి అనిల్ సహకారంతో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ శంకర్‌బాబు యాభై మంది విద్యార్థులకు స్టడీమెటీరియల్స్‌ను అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పది ఫలితాలు భవిష్యత్తుకు గీటురాయన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదుర్గ, ఆర్ఐ సాహితి, గ్రామస్తులు దివి నాగరాజు పాల్గొన్నారు.

కళ్లంలో అంతర కళాశాలల మహిళా వాలీబాల్ టోర్నీ



గుంటూరు రూరల్: విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని కళ్లం ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి తెలిపారు. శనివారం చౌడవరం గ్రామంలోని కళాశాలలో కాకినాడ జేఎన్‌టీయూ అంతర కళాశాలల మహిళా వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళా వాలీబాల్ టోర్నమెంట్ రెండు రోజులు నిర్వహించనున్న పోటీలకు 5 జిల్లాల నుంచి 200 మందికి పైగా మహిళా క్రీడాకారిణిలు పాల్గొంటున్నారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బియస్‌బి రెడ్డి, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఎం.భాస్కరరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రపంచంలో ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని, మహిళా క్రీడాకారులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. క్రీడాపోటీలలో జేఎన్‌టీయూకె అంతర కళాశాలల క్రీడాపోటీల విభాగం సెక్రటరీ డాక్టర్ జీపీ రాజు, కళాశాల చైర్మన్ కళ్ల మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ పి.వెంకటేశ్వరరెడ్డి, టోర్నమెంట్ పోటీల నిర్వహణ సెక్రటరీ పి.పున్నారెడ్డి పాల్గొన్నారు.

చలపతి ఫార్మసీలో ప్రపంచ ధ్యాన దినోత్సవం



గుంటూరు రూరల్: ప్రపంచ వ్యాప్తంగా ధ్యానం యొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించేందుకు, ప్రపంచ ధ్యాన దినోత్సవం డిసెంబర్ 21న జరుపుకునేందుకు ఐక్యరాజ్యసమితి ప్రతిపాదించిందని చలపతి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ నాదెండ్ల రామారావు తెలిపారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నగర శివారుల్లోని లాం నందున్న చలపతి ఫార్మసీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ రోజు ప్రత్యేకంగా మన ఆత్మశాంతి, ఆరోగ్యం, ప్రపంచ శాంతి కోసం ధ్యానాన్ని ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉండాల కోరారు. కళాశాలలో చలపతి పూర్వ విద్యార్థుల సంఘం, నేషనల్ డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా సంయుక్తంగా విద్యార్థులకు క్రాస్వర్డ్ పజిల్, ఆర్ట్ ఆన్ మెడిటేషన్, వీడియో మేకింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతలకు కెన్యా, హెర్బ్స్ అండ్ మోర్ లిమిటెడ్, జనరల్ మేనేజర్ ప్రొఫెసర్ ఎం హేమంత్ కుమార్ బహుమతులను ప్రదానం చేశారు.

జనం గుండెల్లో వైఎస్ జగన్

- వైఎస్సార్ సీపీ పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ
- వాడవాడలా మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



కొత్త రెడ్డిపాలెంలో వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణకు కేక్ తినిపిస్తున్న అభిమానులు



కేక్ కట్‌చేస్తున్న ప్రత్తిపాడు సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్

పొన్నూరు: సంక్షేమ పథకాల సారథిగా, అభివృద్ధి ప్రదాతగా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని పార్టీ పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. పొన్నూరు నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలాల ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు నేతృత్వంలో కేక్ కట్ చేసి, పండ్లు, దుప్పట్లు పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టారు.

- పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. తొలుత 23 వార్డు లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. 8వ వార్డులో మాజీ కౌన్సిలర్ ఎం.అనీల కుమారి ఆధ్వర్యంలో సభలో పేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. అనంతరం దేవరకొండ గోపి ఆధ్వర్యంలో విద్యానగర్, కసుక్రు రోడ్డులోని వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భవనం పద్మలీల, నాయకులు డాక్టర్ రూత్ రాణి, ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ నాజర్, ఎందేటి వెంకట సుబ్బయ్య, అంబటి వెంకటేశ్వరరావు, గేరా కుమారి, సంజీవ్, వట్టిప్రోలు రంగారావు, సుషోబిత, దేవరకొండ గోపి, మూర్తిరాజు, సర్దార్ పాల్గొన్నారు.

కొత్తరెడ్డిపాలెంలో...

చేబ్రోలు: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శనివారం చేబ్రోలు మండలం కొత్త రెడ్డిపాలెం లోని వినాయకుడి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వైఎస్ఆర్ సెంటర్ వద్ద పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీ కృష్ణ స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేశారు. పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని అంబటి మురళి కృష్ణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కొక్కిలిగడ్డ కిరణ్ కుమార్, షేక్ జానీ, గుంటూరు శ్రీరెడ్డి ,పి కోటేశ్వరావు, కాసు ఈశ్వర రెడ్డి, ఆదాం, అప్పిరెడ్డి, కేశవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు రూరల్‌లో...

గుంటూరు రూరల్: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని జొన్నలగడ్డలో గ్రామ ప్రజలు, వైఎస్సార్‌సీపీ నాయకులు జననేత జన్మదిన వేడుకల సందర్భంగా భారీ కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంచారు. అనంతరం గ్రామంలో భారీ అన్నదానం నిర్వహించారు. పేదల ఆత్మీయ బంధువు మన జననేత జగనన్న అని ఆయన ప్రతి కుటుంబంలో పెద్దకొడుకుగా నిలిచాడని రూరల్ మండలం ఎంపీపీ ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి తెలిపారు. శనివారం ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా ఎంపీపీ మండలంలోని వెంగళాయపాలెం, చల్లావారిపాలెం, నల్లపాడు గ్రామాల్లో కేక్‌లు కట్‌చేసి వేడుకలను నిర్వహించారు. నల్లపాడులో డివిజన్ అధ్యక్షుడు దుగ్గెంపూడి యోగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి వేడుకలను నిర్వహించారు. మండల యువజన విభాగం నాయకుడు దారం అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఏటుకూరు గ్రామంలోని నిర్మల్ నిలయం అనాథ ఆశ్రమంలో జననేత జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి అనాథ బాలబాలికలకు అన్నదానం చేశారు. మల్లవరంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు.

పేదలకు అండగా జగనన్న

గుంటూరు రూరల్: అన్ని వర్గాల పేద కుటుంబాలకు ఆప్త బంధువు జననేత జగనన్న అని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ తెలిపారు. శనివారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని ఏటుకూరు బైపాస్‌లోని నియోజకవర్గం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బలసాని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు జగనన్న అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి దేశంలోనే మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపాడన్నారు. దేశంలో కనీ వినిఎరుగని రీతిలో సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే ప్రతి కుటుంబానికి అందించిన ఘనత కేవలం జగనన్నకే దక్కిందన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఇన్‌చార్జి బలసాని క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

తిరుగులేని ప్రజానాయకుడు వైఎస్ జగన్

ప్రత్తిపాడు: తిరుగులేని ప్రజానాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని పార్టీ సీనియర్ నాయకుడు గట్టు విజయ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని యనమదల మెయిన్ సెంటరులో శనివారం రాత్రి అట్టహాసంగా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పార్టీ శ్రేణుల జయజయధ్వానాల నడుమ జగన్ జన్మదిన కేక్‌ను కట్ చేసి పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

- ప్రత్తిపాడులోని గుంటూరు–పర్చూరు పాతమద్రాసు రోడ్డులో పాతమల్లాయపాలెం కూడలిలోని దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.
- పాతమల్లాయపాలెం మెయిన్ రోడ్డులోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. బర్త్‌డే కేక్‌ను కట్ చేశారు. నీ పాలన జనరంజకం జగనన్న అంటూ కేకలు వేస్తూ సంబరాలను హోరెత్తించారు.

పొన్నూరు: మండలంలోని మామిళ్లపల్లిలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ అంబటి మురళీకృష్ణ పాల్గొని కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో షేక్ బుడే సాహెబ్ , పఠాన్ సిలార్ బాషా, మాజీ సర్పంచ్ లంకపోతు పిచ్చిరెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు కూరాకుల సాంబశివరావు, లంకపోతు హరి మాధవ రెడ్డి, పోలూరి పూర్ణయ్య, మీరావలి, అంబటి వెంకటేశ్వరరావు, సూరిశెట్టి శివయ్య, సూరిశెట్టి ప్రసాద్ రావు, సాతులూరు విజయ్, తమన ఆదాం, పాస్టర్ శ్యామ్ పాల్గొన్నారు.

పెదకాకాని మండలంలో..

పెదకాకాని: వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం పెదకాకానిలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ కేక్ కట్ చేశారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తొలుత పెదకాకాని బాజీబాబా దర్గాలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని అగతవరప్పాడులో జరిగిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో అంబటి మురళీకృష్ణ పాల్గొని కేక్ కత్తిరించారు. ఈ వేడుకల్లో ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కామినేని శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ల జ్యోతి, సర్పంచులు గోళ్ల స్వరూపరాణి, పిట్టు శివకృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు షేక్ షహనాజ్, స్థానిక నాయకులు ఆలపాటి రాఘవ, తాడిశెట్టి వెంకట్రావు, తాడిబోయిన వేణు, వుయ్యూరి సతీష్, కొండమడుగుల శ్రీనివాసరెడ్డి, ఆత్మకూరి శేషిరెడ్డి, కురగంటి సుధాకర్, బద్దెపూడి రమేష్ దానబోయిన నాగేశ్వరరావు, మురికిపూడి చంద్రశేఖర్, కారంకి వెంకటేశ్వర్లు, షేక్ ఆరిఫ్, షేక్ నజీర్, సఫారి బాబు, చాగంటి మురళీమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ



పెదనందిపాడులో వృద్ధులకు దుస్తులు,పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కాకుమాను: మండలంలోని గ్రామాలలో శనివారం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, జన హృదయనేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెదనందిపాడు మండల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ ఖాసింపీరా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా భారీ కేక్ కట్‌చేసి వృద్ధులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు దాసరి పద్మారావు, దానమ్మ, పార్టీ సాంస్కృత విభాగం జిల్లా అధ్యక్షులు చెరుకూరి సాంబశివరావు, పెదనందిపాడు ఉప సర్పంచ్ దివి రాంబాబు, ప్రత్తిపాడు మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ కొండా కృష్ణారెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు భూషయ్య, డి.నాగయ్య, ఎంపీటీసీ సుందరం, జేసీఎస్ కన్వీనర్ రవి, కో–ఆప్షన్ మెంబర్ మస్తాన్‌వలీ, దుర్గా ప్రసాద్, గొట్టిముక్కల సుబ్బారావు, అల్లడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాకుమానులో.. వ్యవసాయ సలహా మండలి జిల్లా మాజీ చైర్మన్ నల్లమోతు శివరామకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కాకుమానులో ఎంపీటీసీ–2 కానుగుల పరమేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బీకేపాలెంలో... మండలంలోని బీకేపాలెంలో పార్టీ సీనియర్ నాయకులు కొత్త అమేష్ ఆధ్వర్యంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.

పెదనందిపాడు మండలంలోని జీజీ పాలెంలో గ్రామ సర్పంచి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.



పట్టణ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మురళీకృష్ణ



పట్టణంలోని 8వ వార్డులో వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



వెంగళాయపాలెం కేక్ కట్‌చేస్తున్న నిర్వహిస్తున్న ఎంపీపీ ఇంటూరి పద్మావతిఅంజిరెడ్డి తదితరులు



యనమదలలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



పెదకాకాని బాజీబాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న అంబటి మురళీకృష్ణ

ప్రభువైన ఏసుక్రీస్తు జననమే క్రిస్మస్



సెమీ క్రిస్మస్ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు



పెదకాకానిలో సెమీక్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న విక్టర్ మోజెస్



సెమీ క్రిస్మస్ వేడుకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

పెదకాకాని: లోకరక్షకుడైన ఏసుక్రీస్తు సర్వమానవాళి కోసం తిరిగి జన్మించడమే క్రిస్మస్ అని క్రీస్తు కృపాలయం సంఘ కాపరి రెవరెండ్ జీఎం విక్టర్ మోజెస్ అన్నారు. పెదకాకాని లూథర్‌గిరికాలనీలో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఏఈఎల్‌సి క్రీస్తు కృపాలయం సంఘకాపరి రెవరెండ్ జీఎం విక్టర్ మోజెస్ మాట్లాడుతూ దావీదు పట్టణమందు రక్షకుడిగా ప్రభువైన ఏసుక్రీస్తు జన్మించాడన్నారు. క్రిస్మస్ అంటేనే ప్రేమ, సంతోషం, సమాధానం, ఒకరి పట్ల ఒకరికి ప్రేమ కలిగి ఉండాలన్నారు. ఏసు ప్రభువు నిత్య రాజ్యానికి మార్గం చూపినందుకు సంతోషం, సమాధానంతో జీవించాలన్నారు. నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు సంఘకాపరి బీజే రత్నబాబు, గ్రామ సర్పంచి గోళ్ల స్వరూపరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కత్తిరించి సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

పాపుల రక్షణకే క్రీస్తు జననం

కాకుమాను: పాపులను రక్షించుటకే ప్రభువైన ఏసు క్రీస్తు మానవ కుమారునిగా పశువుల పాకలో జన్మించారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. మండల కేంద్రం కాకుమాను టీడీపీ కార్యాలయంలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ పాపులను రక్షించుటకు ఏసు క్రీస్తు మానవ కుమారినిగా పశువుల పాకలో జన్మించారని ప్రతి ఒక్కరు ఆయన చూపిన ప్రేమ, శాంతి ,కరుణ అనే మార్గంలో నడవాలని ఆయన తెలిపారు. ఈసందర్భంగా కేక్ కట్ చేశారు.

సెయింట్ ఆన్స్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

గుంటూరు రూరల్: నగర శివారుల్లోని గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ టి.సంధ్య క్రిస్మస్ కేక్ కట్‌చేసి మాట్లాడారు. రెవరెండ్ ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ దైవ విధేయత అనేది మనిషిలో మానవత్వంతో సంతోషకరమైన జీవితాన్ని అందిస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా సెయింట్ ఆన్స్ వ్యవస్థాపకురాలు మదర్ జ్ఞానమ్మ 150 వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు క్రీస్తు జననం, నాటక ప్రదర్శన చేశారు. విద్యార్థినులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

ప్రత్తిపాడు: క్రీస్తు బోధనలు అనుసరణీయమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడులోని రామానగర్ కాలనీ సమీపంలో ఉన్న చర్చిలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు బి. రామాంజనేయులు పాల్గొన్నారు. క్రీస్తు జన్మదిన కేక్‌ను కట్ చేశారు.

ఆర్‌వీఆర్‌జేసీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

గుంటూరు రూరల్: ఆర్‌వీఆర్‌జేసీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, గౌతు శిరీష, యార్లగడ్డ వెంకన్నచౌదరి హాజరయ్యారు. శనివారం చౌడవరంలోని ఆర్‌వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో 1995–99 విద్యా సంవత్సరం వివిధ విద్యా సంవత్సరాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. గుడివాడ ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థికి భవిష్యత్తును నిర్ణయించేది కళాశాల వేదికేనని, ఎడ్యుకేషన్, ఇండస్ట్రీతో అనుసంధానం చేసుకుంటూ ఐటీ, ఏఐ, ఎంఎల్, వంటి ఆధునిక టెక్నాలజీలలో నూతన పరిశోధనలు జరపాలని ఆకాంక్షించారు. కళాశాలను ఇన్నోవేషన్‌హబ్‌గా మార్చేందుకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. పలాస ఎమ్మెల్యే శిరిషా మాట్లాడుతూ తమకు ఉజ్వల భవిష్యత్తును అందించిన కళాశాలను మరువకూడదని, రాష్ట్రంలోనే కాకుండా, దేశంలో ఆర్‌వీఆర్ జేసీ అగ్రస్థానంలో ఉండటం తమకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ మద్దినేని, కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ ఆర్.గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, ఏవో డైరెక్టర్ డాక్టర్ ఎన్వీ శ్రీనివాసరావు, డాక్టర్ స్వర్ణశ్రీ, అలమ్ని ప్రెసిడెంట్ రత్నప్రసాద్ పాల్గొన్నారు.

సీతారాముల తెప్పోత్సవం



సీతారాముల పల్లకీసేవ



తెప్పోత్సవ దృశ్యం

గుంటూరు ఎడ్యుకేషన్: సంపత్‌నగర్‌లోని శ్రీశృంగేరీ పీఠ పాలిత శ్రీరామనామ క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీరామకోటి మహోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీసీతారామ పరివార తెప్పోత్సవాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఉదయం శాంతి హోమం, పూర్ణాహుతి, చక్రతీర్థ సంప్రోక్షణతో పాటు గాయనీ మణులతో శ్రీరామనామ సంకీర్తన గావించారు. ఈసందర్భంగా పల్లకీసేవ కన్నుల పండువగా సాగింది. శ్రీరామనామ క్షేత్ర నిర్వాహకులు రాగం వెంకట లీలా సుందరి, మస్తాన్‌రావు దంపతులు, పోలిశెట్టి శ్రీహరిప్రసాదరావు, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఉత్సవాలు ముగియనున్నాయి.

భూ సమస్యలకు సత్వర పరిష్కారం

పొన్నూరు: భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తహసీల్దార్ మహమ్మద్ జియావుల్‌హక్ అన్నారు. శనివారం మండలంలోని ఉప్పరపాలెం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సభలో తహసీల్దార్ పాల్గొని ప్రజల నుంచి 24 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఏఓ రమేష్, సర్వేయర్ సత్యనారాయణ, ఆర్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బంగారం తాకట్టు పెట్టి మోసం చేసిన వారి పై కేసు

లక్ష్మీపురం: బంగారం బ్యాంకులో తాకట్టులో ఉండగా వాటిని విడిపించి వేరే బ్యాంకులో మరలా తాకట్టు పెట్టి పెద్ద మొత్తంలో లోన్ ఇప్పిస్తామని చెప్పి మహిళను ఇద్దరు వ్యక్తులు మోసం చేశారని భాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరండల్‌పేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.. పట్టాభిపురం సాయినగర్‌కు చెందిన మాకినేని అనిత, భర్త శ్రీనివాసరావుకు చెందిన బంగారం నగ లు బ్యాంకులో తాకట్టులో ఉన్నాయి. వాటిని బ్రాడీపేటకు చెందిన కోటేశ్వరరావు, రాజశేఖర్‌రెడ్డి బ్యాంకులో నుంచి విడిపించి వేరే బ్యాంకులో పెట్టి పెద్ద మొత్తంలో లోన్ ఇప్పిస్తామని చెప్పారు. 2022లో బంగారం తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి వారి వద్దనే ఉంచుకుని మోసం చేశారు. బాధితురాలు రూ.18 లక్షలకు సంబంధించి అవసరమైతే వడ్డీతో సహా చెల్లిస్తానని చెప్పిన కాలయాపన చేస్తున్నారు. దీంతో బాధితురాలు శనివారం అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.